కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 20, జూలై 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం

- మద్దులపల్లిలో శాశ్వత భవనం ఏర్పాటుకు మంత్రి పొంగులేటి కృషి
- కాంటూర్ సర్వే పూర్తి చేసిన జెఎన్టీయూ అధికారులు
- త్వరలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు

5



# విద్యా వ్యవస్థలో సరికొత్త విధానం...!!

- 3వ తరగతి వరకు అంగన్ వాడీల్లోనే ప్లేస్కూల్ తరహా బోధన
- 4 నుంచి సెమీ రెసిడెన్షియల్స్.. విద్యార్థులకు రవాణా సదుపాయం
- విద్యావేత్తలతో చర్చించి ప్రణాళికలు రూపొందించాలని విద్యాశాఖకు ముఖ్యమంత్రి ఆదేశాలు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**
రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని విద్యా శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి
- మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు

2



## ఆర్థిక శాఖ సిబ్బందికి డిప్యూటీ సీఎం విందు

2



## రంగరాయన్స్ బాయ్స్(1980)



- చదువుల తల్లి రుణం తీర్చుకున్న పూర్వ వైద్య విద్యార్థులు
- రూ.60 లక్షల సొంత డబ్బులతో మెరుగులు దిద్దిన 1980 బ్యాచ్
- కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీకి అపూర్వ వైభవం
- 21జూలై 2024న అట్టహాసంగా ప్రారంభంకానున్న పారా క్లినికల్ గ్యాలరీ
- ముఖ్యఅతిథులుగా రానున్న అతిరథ మహారథులు
- సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్న వైద్యులు

6



## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి
- మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సూచించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా అధికారులకు తెలియజేయాలని, ఏ సమయంలో ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి అక్కడికి చేర్చాలని, అలాగే పునరావాస కేంద్రాల్లో వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి**

వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున గ్రామాల్లో, పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, వాటర్ ట్యాంక్స్, క్లీనింగ్ చేయాలని, డ్రైనేజ్, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీ ఎంపీ నామ సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, జిల్లా ప్రధాన వైద్యశాలలో సరిపడ మందులు సిద్ధంగా వుండే విధంగా చూసుకోవాలని, అంటు వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, అధికారుల అందరూ సమన్వయంతో కలిసి పని చేస్తూ ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాలన్నారు.

# విద్యా వ్యవస్థలో సరికొత్త విధానం...!!

(మొదటిపేజీ తరువాయి..)

సిద్ధం చేయాలని విద్యాశాఖ ముఖ్య కారదర్శి బుర్రా వెంకటేశం , ఇతర అధికారులకు సీఎం సూచించారు.

ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్‌కు సమాంతరంగా అన్ని చోట్లా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ పై విద్యా శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఎం ఈ మేరకు సూచనలు చేశారు.

**అంగన్ వాడీలకు సింగిల్ టీచర్**

చిన్న పిల్లలకు సొంత గ్రామాల్లోనే సౌకర్యవంతంగా ఉండేలా ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంగన్ వాడీలలో ఇప్పుడున్న సిబ్బందికి అదనంగా విద్యా బోధన కోసం ప్రత్యేకంగా ఒక టీచర్ నియమించేలా ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.

**రెసిడెన్షియల్స్‌కు రవాణా సదుపాయం**

3వ తరగతి వరకు అంగన్ వాడీ ప్లే స్కూల్ లో బోధన తర్వాత విద్యార్థులు 4వతరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకునేలా ప్రణాళికలు ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు వెళ్లివచ్చేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలని సీఎం సూచించారు.

**విద్యావేత్తలతో చర్చించాక పైలట్ ప్రాజెక్టు**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ప్లే స్కూల్, సెమీ రెసిడెన్షియల్ విధానాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయడానికంటే ముందే విద్యా వేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని విద్యా శాఖను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యావేత్తల సూచనలను బట్టి ముందుగా ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు ఉండాలని సీఎం చెప్పారు.

**సీఎస్ఆర్ ఫండ్స్ తోనూ..**

పాఠశాల్లో వసతులు, సౌకర్యాల పెంపు కోసం ప్రభుత్వ నిధులతోపాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ( సీఎస్ఆర్) ఫండ్స్ పైనా దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. వీటితోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి : సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీభార్గవి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ప్రస్తుతం కొనసాగుతున్న తుఫాను కారణంగా వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించే పనిలో మండల అధికారులు నిమగ్నమై ఉన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా మండల పరిధిలోని చిలుకూరు గ్రామం వద్ద కట్టలేరు నది ప్రవాహ పరిస్థితిని మధిర రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ భార్గవి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు, పశువుల కాపరులతో సమావేశమై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, రావిరాల సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సిఐ మధు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర పోలీస్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ మధు కోరారు. శుక్రవారం మధిర శివాలయం వద్ద పొంగి ప్రవహిస్తున్న వైరానదిని మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్ల తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకువాగులు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు చేపల వేటకు నదులు వద్దకు వెళ్ళవద్దన్నారు. యువత రీల్స్ చేసేందుకు నదులు వద్దకు, వాగులు వద్దకు వెళ్లటాన్ని నిషేధించినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా వాగులు నదులు పొంగితే వెంటనే స్థానిక పోలీసులు గాని 100 గాని సమాచారం అందిస్తే తక్షణమే పోలీసు సిబ్బంది వస్తారని ఆయన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన గృహాల్లో ప్రజలు ఎవరు ఉండొద్దన్నారు. వర్షాలకు గోడలు నాని కూలే ప్రమాదం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పట్టణంలో 21 గృహాలను కొల్చాలని నోటీసులు అందించడం జరిగిందన్నారు. పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్, ఎర్రగుంట రమేష్, సిద్ధంశెట్టి సందీప్ పాల్గొన్నారు.

## ఆర్థిక శాఖ సిబ్బందికి డిప్యూటీ సీఎం విందు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్ :** ఆర్థిక శాఖ అధికారులు, సిబ్బందికి శుక్రవారం సాయంత్రం డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కమల్లు గారు ప్రజాభావన్ లో విందు ఏర్పాటు చేశారు. బడ్జెట్ నేపథ్యంలో అధికారులు, సిబ్బంది మానసిక ఒత్తిడికి గురి కాకుండా, సుహృద్భావ వాతావరణంలో పనిచేసుకోవాలన్న ఆలోచనతో విందు ఏర్పాటు చేశారు. బడ్జెట్‌కు ముందు అధికారులు సిబ్బందికి ఆర్థిక శాఖ మంత్రి విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీ గా వస్తోంది.. ఆనవాయితీ కొనసాగింపులో భాగంగా శుక్రవారం సిబ్బందికి డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సిబ్బంది ప్రతి ఒక్కరిని దగ్గరికి వెళ్లి పలుకరించి, యోగ క్షేమాలు విచారించారు.

# గోదావరి వరదనీరు దుమ్ముగూడెం గ్రామంలోకి చేరకుండా స్లూయిస్ మూసివేసిన అధికారులు





కెరటం న్యూస్ ప్రతినిధి  దుమ్ముగూడెం జూలై 19: గత కొన్ని రోజులనుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండగా గోదావరి కనుసంధానమైన వాగులు వంకలు పొంగిపొర్లతో గోదావరిలో భారీగా వరద నీరు చేరుతుండగా మరోపక్క పురుగు రాష్ట్రమైన చత్తీస్గఢ్ రాష్ట్ర అడవుల నుంచి ప్రవహిస్తున్న వాగులు వంకలు కూడా ఉధృతంగా పొంగి పోలడంతో ఆ వరద నీరు అంతా గోదావరిలో చేరుతుంది దీంతో గోదావరి గత రెండు రోజుల నుండి క్రమేపి పెరుగుతుంది  దుమ్ముగూడెం సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్ట వద్ద కూడా గోదావరి పెరుగుతుంది దీంతో నీటిపారుదల శాఖ అధికారులు దుమ్ముగూడెం గ్రామంలోకి వరద నీరు చేరకుండా  కరకట్ట హెడ్ లాక్స్ వద్ద ఉన్న రెండు స్లూయిజ్లను నీటిపారుదల శాఖ అధికారులు ఆదేశాల మేరకు ఏఈఈ రాజ్ సుహాస్, టెక్నీషియన్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో ఇసుక బస్తాలతో రెండు స్లూయిజులను మూసివేశారు. ప్రస్తుతం దుమ్ముగూడెం హెడ్లాక్ వద్ద 12 అడుగులు నీటి మట్టం వుంది ఇది కాస్త పెరిగి 15 అడుగులు నీటిమట్టం చేరుకుంటే స్లూయిస్ గుండా గ్రామంలోకి నీరు వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా వాటిని పటిష్టపరిచారు. గత వరదలను పరిగణలోకి తీసుకొని ఇప్పటికే ఇరిగేషన్ అధికారులు సిబ్బంది గత పది రోజులు క్రితమే నావిగేషన్ కెనాల్ గేటు దగ్గర బలహీనంగా వున్న కరకట్టను ఇసుక బస్తాలతో పటిష్టపరిచారు గోదావరి వరద పెరుగుతున్న దృశ్య నీటిపారుదల అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉన్నట్లు  అధికారులు తెలిపారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- అత్యవసరమైతే డయల్ 100నకు ఫోన్ చెయ్యండి
- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగులు మీరా



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు, వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దు.పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి  పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉంటాం .ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలి.

# మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'అక్షరాల తోవ' కథా, కవితా కార్యశాల





**ఖమ్మం, జూలై 19, కెరటం న్యూస్:**'అక్షరాల తోవ 'సాహితీ సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఖమ్మంలోని మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రచనలు చేయడం ఎలా అనే అంశంపై కథ, కవిత కార్యశాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాలతోవ నిర్వాహకులు నామ పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ళ ఉపేందర్ పాల్గొని కథ రచనలో వస్తువు సేకరణ, కథనం, మలుపు,ముగింపు ఎలా ఉండాలి, ఎలా రాయాలి అనే అంశాలపై విద్యార్థులకు కథల ద్వారా అవగాహన కల్పించారు. వారి ద్వారా చిన్న చిన్న కథలు చెప్పించగలిగారు. తొలుత బాలసాహితీ వేత్త, పాఠశాల ఉపాధ్యాయుడు సయ్యద్ షఫీ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి మాట్లాడారు. అక్షరాల తోవ వారు తమపాఠశా లలో కార్యశాల నిర్వహించడం సంతోషదా యకమన్నారు. తెలుగు భాష మీద మమకారం పెంచుతూ సాహిత్యం పట్ల అభిమానం పెంచాలనుకో వటం దానిపై ఈ సంస్థ చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. అధ్యయనం, పరిశీలన పెంచుకుని రానున్న రోజుల్లో విద్యార్థులు గొప్ప సాహితీవేత్తలు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల బాల బాలికలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధిర ఏపిపి జి నాగలక్ష్మికి ఘనంగా వీడ్కోలు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర కోర్టులో గత తొమ్మిది సంవత్సరాలుగా ఏపీపీగా పని చేస్తూ ఈరోజు కొత్తగూడెం కోర్టుకు బదిలీపై వెళుతున్న ఏపీపీ జి నాగలక్ష్మికి బార్ అసోసియేషన్ ఘనంగా వీడ్కోలు పలికింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధిరకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇంతమంది న్యాయవాదుల మనసులను చురగొనడం చాలా అదృష్టంగా వ్యాఖ్యానించారు .కొత్తగా వచ్చే ఉద్యోగస్తులు ఇలాంటి ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని న్యాయమూర్తి ఉద్బోదించారు.  ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు ,ఏపీపీ జున్ను భద్రయ్య, సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు ,సుంకు మోహన్దాస్ ,నంబూరు జనార్ధన్ రావు ,చింతల గోపాల్ ,దేవరపల్లి సుబ్రహ్మణ్యం ,కట్టా పూర్ణచంద్రరావు ,కాపూరి రమేష్ ,చావలి రామరాజు, పల్లపోతుల కృష్ణారావు, భైరవ భట్ల శ్రీనివాసరావు,  మరియు బార్ అసోసియేషన్  న్యాయవాదులు పాల్గొన్నారు.  ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఏపీపీ నాగలక్ష్మి  మాట్లాడుతూ న్యాయవాదులు,న్యాయమూర్తులు సహకరించటం వల్లనే తను ఈ బాధ్యతల్ని దిగ్విజయంగా పూర్తి చేయగలిగానని,అందుకు గాను బార్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. మరో ఏపీపీ జున్ను భద్రయ్య మాట్లాడుతూ నాగలక్ష్మిని ఆదర్శంగా తీసుకొని బార్ మరియు  బెంచ్ సహకారంతో పేద ప్రజలందరికీ న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని వ్యాఖ్యానించారు.  ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థి ఉన్నత విద్యకు చేయూత



**ఖమ్మం, జూలై 19, కెరటం న్యూస్:** ఉన్నతవిద్య కోసం తపన పడుతున్న నిరుపేద విద్యార్థికి పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా నిలిచింది. మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన అడారి వినయ్ కోల్కత్తా నిట్లో మూడవ సంవత్సరం చదవించటానికి విద్యార్థి తల్లి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ట్రస్ట్ ఛైర్మెన్ పరిశ పుల్లయ్య విద్యార్థికి ఆర్థిక చేయూత ఇవ్వాలని నిర్ణయించారు. శుక్రవారం ట్రస్ట్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 20,000/– చెక్కు తన మనుమరాలు కుంచకూరి పోష్యసాయి చేతుల మీదుగా  అందించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మెన్ పరిశ పుల్లయ్య ,పరిశ ఝాన్సీ కుమారి ,అంగన్వాడీ ఉపాధ్యాయులు లక్ష్మీ, శ్రీ లక్ష్మి పాల్గొన్నారు.

## మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థుల డైరీని ఆవిష్కరించిన: ఎంఈఓ వై. ప్రభాకర్



మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: మధిర మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలకు నూతనంగా పదోన్నతిపై విచ్చేసిన ఉపాధ్యాయులు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, షేక్ ఇబ్రహీం, లావుడ్యా రవికుమార్, బాణోత్ రాందాస్‌ల సౌజన్యంతో మాటూరు ఉన్నత పాఠశాలలోని విద్యార్థు లందరకు పదివేల రూపాయల విలువైన డైరీలను సమకూర్చగా శుక్రవారం మధ్యాహ్నం మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ చేతుల మీదుగా పాఠ శాల విద్యార్థిని, విద్యార్థులందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమ ంలో ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ ఈ డైరీని విద్యార్థి తన జీవితంలో ఒక భాగంగా అనుసరిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థి ఏం నేర్చుకున్నాడు, ఇంటి వద్ద చేయవలసిన పని వివరాలు తల్లిదండ్రులకు తెలియజేయడమే కాకుం డా, ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులకు సమాన ప్రాముఖ్యతని స్తూ పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి దోహదపడుతుందని తెలియజేశారు. మధిర మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డైరీలు అందించిన మొదటి ప్రభుత్వ పాఠశాలగా మాటూరు ఉన్నత పాఠశాల నిలిచిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ నూతనంగా పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయులు చక్కగా బోధించడమే కాక విద్యార్థుల ప్రగతికి సహాయపడే డైరీని అందించినందు కు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు దీవి సాయి కృష్ణమాచా ర్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు,కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, షేక్ ఇబ్రహీం, లావుడ్యా రవికుమార్, బాణోత్ రాందాస్ లతో పాటు పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### తిరుపతి కనకారావు భౌతిక ఖాయానికి నివాళులు



చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి: మత్కేపల్లి మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి కనకారావు గారు అకాలగా మృతి చెందారు. వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నీబోయిన గోపి, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మత్కేపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కంచం కోటేశ్వరావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొల్లికొండ రామారావు,సొసైటీ డైరెక్టర్ పలమల రామారావు, బొల్లి కొండ వెంకట్, నారాయణ, తిరుపతి రామ్మూర్తి, బండి ఉపేందర్, తిరుపతి రామ కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వం

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**
- **రైతు సంబరాల్లో పలు చోట్ల హాజరు**





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల కళ్ళల్లో ఆనందం నింపాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. రైతు సంబరాల్లో భాగంగా గురువారం ఆయన ఖమ్మం మార్కెట్ లో దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల చినవెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, రఘునాథ పాలెం మండలం శివాయిగూడెం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నేడు అన్నదాతల ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమకావడం తెలంగాణ రైతన్న చరిత్ర లో సువర్ణక్షరాలతో లిఖించాల్సిన రోజని రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన రేవంత్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షం గా ఉంచి అభివృద్ధి పథంలో నడిపియాలని రైతులందరు ఆశీర్వదించారు కాంగ్రెస్ నాయకులు మాట్లాడ్తూ మాపై నమ్మకం తో అధికార పీఠాన్ని ఇచ్చిన యావత్ తెలంగాణ రాష్ట్ర రైతన్న ఋణం తీర్చుకునే శుభతరుణం ఈ రోజని ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో శివాయిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వీరితో పాటు మాజీ AMC ఛైర్మన్ మానుకొండ రాధకిషోర్,కార్పొరేటర్ మలీదు జగన్, కొప్పెర ఉపేందర్, గుత్తా వేంకటేశ్వరరావు, సాదే శంకర్, తల్లాడ రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్తును మార్చే బలమైన ఆయుధం విద్య: ఎంఈఓ వై ప్రభాకర్



మధిర కెరటం న్యూస్ ప్రతినిధి : మధిర మండలంలోని ఎంపియుపిఎస్ రాయపట్నం పాఠశాలలో ఇంచార్జ్ హెచ్ ఎం అజయ్ కుమార్ అధ్యక్షతన నోటు పుస్తకాల బహుకరణ కార్యక్రమం జరిగింది. కీర్తిశేషులు గంట సరోజినీ సత్యం గార్ల జ్ఞాపకార్థం వారి కుమార్తె గంటా రజిని ,అల్లుడు రామానంద్ గార్లు 50 వేలు రూపాయలు విలువచేసే నోటు పుస్తకాలు, పెన్నులు పెన్సిల్లు 100 మంది విద్యార్థులకు బహూకరించడం జరిగిన ది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చే న గౌరవ మండల ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థుల, మానవ జీవితాలను, వారి భవిష్యత్తును మార్చే బలమైన ఆయుధం విద్య అని ఆ విద్య విద్యార్థులందరూ నేర్చుకు ని మంచి పౌరులుగా జీవించాలని గత పది సంవత్సరాల నుండి కీర్తిశేషులు గంట సరోజి నీ మరియు సత్యం గార్ల జ్ఞాపకార్థం వారి కుమార్తె గంట రజిని అల్లుడు రామానంద్ అందరి విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 12 నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు ఇవ్వడం చాలా అభినందనీయమని తెలిపారు. రాయపట్నం గ్రామ మాజీ సర్పంచ్ హరిబాబుమాట్లాడుతూ హైదరాబాద్ నుండి రాయపట్నం వచ్చి ప్రతి సంవత్సరం విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు ఇవ్వడం వారికి విద్యార్థులపై రాయపట్నం గ్రామం పై ఉన్న ప్రేమే అని దీని ద్వారా విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తు సాధించుకోవాలని తెలిపారు. గంట రజనీ, రామానంద్ గార్లు మాట్లాడుతూ విద్యార్థులందరిని మంచిగా చదువుకొని భవిష్యత్తులో స్థిరపడాలని కోరారు.పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం అజయ్ కుమార్ మాట్లాడుతూ గంట రజనీకి ,రామానంద్ కి హరిబాబుకి, పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులందరూ నోటు పుస్తకాలను చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ మేడం, విశ్వనాథం, మహేందర్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# రుణమాఫీ నిధుల కార్యక్రమంలో మాలోత్ రాందాస్ నాయక్



వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని వైరా నియోజకవర్గ వ్యవసాయ శాఖ అధికారులు వైరా మండలం ఖానాపురం గ్రామం రైతు వేదికల ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ లో లబ్ధిదారులైన రైతులతో కలిసి పాల్గొన్న గౌరవ శాసనసభ్యు లు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడు తూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీ ఇది చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా ఉంటుందని ఇది ప్రజల ప్రభుత్వం ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజల పక్షాన ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆనాడు రైతులకు ఏకకాలంలో రాహుల్ గాంధీ గారు వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటించిన ప్రకారంగా ఈనాడు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేస్తున్నామని అన్నారు.

# ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం

- మద్దులపల్లిలో శాశ్వత భవనం ఏర్పాటుకు మంత్రి పొంగులేటి కృషి
- కాంటూర్ సర్వే పూర్తి చేసిన జెఎన్టీయూ అధికారులు
- త్వరలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు



**ఖమ్మం రూరల్ , కెరటం న్యూస్ ప్రతినిధి :** మంత్రి పొంగులేటి చొరవతో పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి రెవెన్యూ పరిధిలో కళాశాలకు కేటాయించిన ముప్పై ఎకరాల్లో శాశ్వత భవనం నిర్మాణం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ప్రభుత్వం ఎన్నికల స్టంట్ లో భాగంగా జెఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించినప్పటికీ దాని నిర్మాణంపై శ్రద్ధ పెట్టలేదు. ప్రస్తుతం కళాశాలను అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాలకు శాశ్వత భవనం ఉండేలా కృషి చేస్తున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం జెఎన్టీయూ అధికారులు కాంటూర్ సర్వేను పూర్తి చేశారు. భవన నిర్మాణానికి కావాల్సిన అన్ని ప్రణాళికలను రూపొందించారు. జెఎన్టీయూహెచ్ డైరెక్టర్లు, ప్రొఫెసర్లు డాక్టర్ వి.వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ బి. రవీంద్ర రెడ్డి, డాక్టర్ డి.రమేష్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ సర్వేయర్ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో ఈ సర్వే నిర్వహించారు. త్వరలోనే శంకుస్థా పన చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు జెఎన్టీయూహెచ్ ఉన్నతాధికారులు తెలిపారు.

# ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో పెద్ద ఎత్తున సంబరాలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీ రెండు లక్షల రుణమాఫీని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న సందర్భంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో పెద్ద ఎత్తున బాణాసంచా టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారి చిత్రపటాలకు పాలాభిశేఖం చేసారు.. దేశంలోనే అతిపెద్ద మొత్తంలో రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం కు దక్కిందని వక్తలు చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్, , నగర కార్పొరేటర్లు కమర్తపు మురళీ,మలిదు జగన్, కొప్పెర ఉపేందర్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోశాధికారి తల్లాడ రమేష్ దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల వెంకటేశ్వర్లు, ఎగుమతి శాఖ అధ్యక్షుడు నల్లమల ఆనంద్, నగర ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ , బొమ్మా



ఉదయ్, వెన్నా శ్రీధర్ బాబు,భాదే రవి, బుర్లె లక్ష్మి నారాయణ ,జహీర్, సాదే శంకర్ బోజెడ్ల సత్య నారాయణ, మరాఠీ యాదయ్య,ఎమ్మే సత్యనారాయణ, మంగ రవి,తుపాకుల మధు మేకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ఘనంగా డిప్లొమా ఓరియంటేషన్ ప్రోగ్రామ్




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిగత క్రమశిక్షణను అలవరుచుకోవాలని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక కళాశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కృష్ణ ప్రసంగిస్తూ విద్య ద్వారా విలువ పేరుగుతుందని, క్రమశిక్షణ ద్వారా గౌరవం పెరుగుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. నూతనంగా తమ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆహ్వానం పలికి వారికి అభినందనలు తెలియచేశారు. అటాన్ మస్ మరియు న్యాక్ 'ఎం' గ్రేడ్ ఉన్న కళాశాలను ఎంచుకున్న విద్యార్థులకు తగిన రీతిలో ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్స్ అందించటం తమ భాధ్యతగా భావిస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ర్యాగింగ్ ఫ్రీ కళాశాలగా జిల్లాలోనే అగ్రగామిగా ఉన్న తమ కళాశాల సదుపాయాలలో, ప్రమాణాలలో, ప్లేస్మెంట్లో డిప్లొమా విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణను అవలంబిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. మూడు సంవత్సరాల డిప్లొమా అనంతరం మరే ఇతర డిగ్రీకు లేనన్ని ఉపాధి అవకాశాలు ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా? కె, అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, డిప్లొమా ఇన్ ఛార్జ్ జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: వైరా ఏసీపీ




**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి :** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో కురుస్తున్న వర్గాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు అప్రమత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా డివిజన్ పరిధిలోని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,అలాగే లోలెవల్ క్యాజువేల వద్ద ప్రవాహం ఎక్కువగా ఉంటే ప్రజలు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించినట్లు తెలిపారు. అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని.. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షాల వల్ల ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని ప్రయాణికులకు సూచించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలమయమయ్యే ప్రాంతాలలో రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా శిథిలమైన ఇళ్లు, బావుల వద్దకు వెళ్లరాదన్నారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద, కరెంటు ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. అత్యవసర సమయాల్లో స్థానిక పోలీస్ అధికారులకు కాని డయల్ 100కు ఫోన్‌చేయాలన్నారు.

నాడు నేడు






# రంగరాయన్స్ Boys 1980s




- రూ.60 లక్షలతో మెరుగులు దిద్దిన 1980 బ్యాచ్
- కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీకి అపూర్వ వైభవం
- 21జూల్కై 2024న అట్టహాసంగా ప్రారంభంకానున్న పారామెడికల్ క్లినికల్ గ్యాలరీ
- ముఖ్యఅతిథులుగా రానున్న అతిరథ మహారథులు
- వైద్య విద్య నేర్పిన చదువులమ్మ ఒడిలో ఒలలాడిన రుణం తీర్చుకున్న అ"పూర్వ" విద్యార్థులు
- సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్న వైద్యులు

## చదువుల తల్లి రుణం తీర్చుకున్న
# పూర్వ వైద్య విద్యార్థులు

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

వారిది పేగు బంధం కాదు.. రక్త సంబంధం అసలే కాదు..ఎవరూ ముడివేయకున్నా ఎన్నటికీ వీడని ముడి పడిన బంధం ఇది.. 1980లో ప్రారంభమైన స్నేహ బంధం వారిది.. వైద్య విద్యలో ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్ననాటి నుండి నాలుగున్నర దశాబ్దాలుగా అల్లుకున్న ఆత్మీయ బంధం.. అధికారంలో ఉన్నా.. అంతస్తులో ఉన్నా.. పూరిగుడిసెలో ఉన్నా.. పేదరికంలో ఉన్నా.. హద్దులే లేని చెలిమికి చిరునామా వాళ్లు.. ఇంతకీ వీళ్లెవర నేగా మీ సందేహం.. వారే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతిష్టాత్మక వైద్య కళాశాలగా ప్రత్యేక చరిత్ర గలిగిన కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ విద్యార్థులు. నేటి మంజుమల్ బాయ్స్‌ల సహకారాన్ని మై మరపించేలా పేరు తెచ్చుకున్న రాయల్ రంగరాయన్స్ బాయ్స్ 1980 బ్యాచ్. సరిగ్గా నాలుగున్నర దశాబ్దా కిందట ఎంబీబీఎస్ చదువుకున్న మెడికల్ కాలేజీ గడిచిపోయిన కాలగతిలో శిథిలావస్థకు చేరుకోకూడదన్న పవిత్రమైన ఆశయంతో 1980 బ్యాచ్ అపూర్వమైన క్రతువును నిర్విఘ్నంగా పూర్తి చేశారు. ఏకంగా రూ.60లక్షలను స్నేహితులంతా సమీకరించి వైద్య విద్య నేర్పిన కళాశాల అభివృద్ధికి పాటుపడ్డారు. చదువులమ్మ ఒడిలో ఒలలాడిన రుణం తీర్చుకున్న అ'పూర్వ' విద్యార్థుల కృషికి ప్రతీ ఒక్కరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. సొంత డబ్బులు వెచ్చించి రూ.60లక్షలతో అధునాతనంగా రూపుదిద్దిన రినోవేటెడ్ పారాక్లినికల్ లెక్చర్ గ్యాలరీని 21జూల్కై 2024 ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభించేందుకు ఏర్పాటు చేశారు. పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ప్రముఖులైన ప్రజాప్రతినిధులు ఈ వేడుకలో పాల్గొంటారు.










## కళాశాల రుణం తీర్చుకున్న పూర్వ వైద్య విద్యార్థులు..

కాకినాడ రంగరాయ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 1980లో ఎంబీబీఎస్ చదివిన 120మంది విద్యార్థులు నాలుగేండ్ల పాటు వైద్య విద్యను చదివి 1985లో బయటి కొచ్చారు. అనంతరం ఉన్నత వైద్య విద్యను పూర్తిచేసుకుని ఒకొక్కరు ఒక్కో చోట తమ వైద్య సేవలు కొనసాగిస్తూ జీవితంలో స్థిరపడిపోయారు. అయినా ప్రతీ మూడు నాలుగేండ్లకు ఒక సారి ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకుంటూ ఆనందాలను పంచుకుంటూ చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ వస్తున్నారు. ఇలా దాదాపు నలభై ఏండ్లుగా అప్రతిహాతంగా అత్మీయ అనుబంధాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఓ సారి వీరంతా కలుసుకున్న సందర్భంగా తాము చదువుకున్న మెడికల్ కాలేజీ వనొస్తే తడవడం, గోడలు, ప్లాస్టిరింగ్ ఊడిపోయి బాగోలేక ఉన్నటువంటి లెక్చర్ గ్యాలరీని అభివృద్ధి చేయాలని గుర్తించారు. మనకు కాలేజీ ఎంతో ఇచ్చింది..కానీ మనం కూడా కాలేజీకి ఎంతో కొంత తిరిగి ఇచ్చేయాలన్న నిర్ణయానికి వచ్చేశారు. నిర్ణయానికి రావడమే కాదు.. ఆ నిర్ణయానికి కార్యరూపం ఇచ్చారు. 1980 బ్యాచ్‌లో ప్రధానంగా డా.కే గురునాథరావు, డా. ప్రకాష్ బాబు, డా.పెద్దేశ్వరరావు, డా.భాస్కర్ చౌదరి, డా.వారా వెంకట్రావు, డా.శేషగిరి, డా.శ్రీధర్, డా.త్రిమూర్తులు, డా.రామచంద్రరావు, డా.బొమ్మిరెడ్డి శ్రీనివాస్, డా.బోగరాజు శ్రీనివాస్, డా.ఎం.శ్రీనివాసరావు, డా.ఎన్‌జీఏవీ రామకృష్ణ, పి.రామచంద్ర జోషి, డా.కే. ఆనంద్, డా.కే నిర్మల, డా.ఆర్ సౌజన్య, డా.సీహెచ్ ప్రసాద్ బాబు, డా.వై వెంకటరావు, డా.డి. బసవరాజు, డా.ఎం. జగన్‌మోహన్, డా.ఆకుల సత్యనారాయణ, డా.ఎస్‌వీ రాంబాబు, డా.కే. సత్యసాయి ప్రసాద్, డా.పి.సుజాత, డా.ఎస్ ఆనందకుమార్, డా.ఆర్ వెంకటరమణ, డా.ఎన్. సుజాత, డా.వి. సుహాసిని, డా.బి సాయికృష్ణ, డా.సుధా కుమారి, డా.సీహెచ్ విజయ భారతలక్ష్మి, డా.ఎంవీ భవాని, డా.వై.శ్రీనివాసరావు, డా.పి.శ్రీనివాసరావు, డా.జీవీవీ సుబ్బారావు, డా.ఆర్ మాలిని, డా.ఆర్‌వీఎస్ ఎన్‌ఎస్ రామచంద్రుడు, డా.బి. వెంకటేశ్వరరావు, డా.లక్ష్మి విద్య, డా.బి.పార్థసారధి, డా.కే. వర ప్రసాదరావు, డా.కే. వెంకటేశ్వరరావు, డా.జీఎస్‌ఎన్ మూర్తి, డా.టి.సరళ, డా.ఓ వీ ఇందిర, డా.ఎన్ రాజకు మారి, డా.జీవీ సత్యనారాయణ తదితరులు అందరూ కలిసి కళాశాలలోని రెండు లెక్చర్ గ్యాలరీలను అధునాతన పద్ధతుల్లో సరికొత్తగా మార్చాలని ఏకంగా రూ.60లక్షలు సొంత డబ్బులు సమీకరించారు. వానొస్తే తడుస్తూ, రంగు వెలిసి పోయి పురాతన భవనంలా ఉన్న లెక్చర్ గ్యాలరీని సరికొత్తగా ఆధునీకరించారు. హాల్లో డిజిటల్ స్మార్ట్ బోర్డులు ఏర్పాటు చేశారు. నాడు ఉచితంగా వైద్య విద్యను చదివి నేడు ఉత్తమ వైద్యులుగా గుర్తింపు పొంది ఆర్థికంగా స్థిరపడిన 1980 నాటి రంగరాయన్స్ బాయ్స్ చేసిన ఈ విలువైన స్ఫూర్తిని మెచ్చుకుని అనేక మంది ప్రశంసలు కురిపిస్తున్నారు. నలభై ఐదేళ్ల నాడు వైద్య విద్యను అభ్యసించిన ఈ అ"పూర్వ" విద్యార్థులు ఆ అవకాశాన్ని ఒడిసి పట్టుకున్నారు.. వైద్య విద్యలో ఓనమాలు నేర్పిన ఆ కళాశాల రుణం తీర్చుకున్నారు.

## చెరగని చెలిమికి శ్రీకారం వారిది..


ఏళ్లు ఎదిగిన పసివాళ్లలా 1980బ్యాచ్ విద్యార్థులు త్యాగానికి అర్థం స్నేహమనీ, లోభాలకు లొంగనిది స్నేహమనీ నిరూపించారు. తల్లి నవ మాసాలు మోసి జన్మనిస్తే.. గురువు నలుగురితో కలిసి సాగే జీవితాన్ని స్తాడు.. అందుకే తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువుదిగా భావిస్తారు.. అలాంటి గురువు పాఠాలు చెప్పిన వేదిక దేవాలయం కంటే పవిత్రమైనది కాదా మరి.! చదువులమ్మకు ప్రతి రూపమైన ఆ దేవాలయం అందంగా తీర్చి దిద్దిన వారి చెలిమిని ప్రతీ ఒక్కరూ మెచ్చుకోకుండా ఉండలేక పోతున్నారు. చెరగని చెలిమికి శ్రీకారం చుట్టి..జీవితమనే మమతల మేడకు ప్రాకారంలా కనీవినీ ఎరుగని అనురాగంతో సొంత డబ్బులు చెల్లించి అధునాతనంగా రూపుదిద్ది కలకాలం గుర్తుండి పోయేలా కొంగొత్త చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచారు.

## 21జూలై 2024న అట్టహాసంగా ప్రారంభం కానున్న పారాక్లినికల్ లెక్చర్ గ్యాలరీ..

తమ సొంత డబ్బులు వెచ్చించి 1980 బ్యాచ్ రూ.60 లక్షల వ్యయంతో అధునాతనంగా రూపుదిద్దిన రినోవేటెడ్ పారాక్లినికల్ లెక్చర్ గ్యాలరీని 21జూలై 2024 ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభిం చేందుకు ఏర్పాటు చేశారు. పాథాలజీ లెక్చర్ గ్యాలరీలో డిజిటల్ స్మార్ట్ బోర్డును 1980 బ్యాచ్‌కు చెందిన ఖమ్మంలోని శ్రీ రాం కిడ్నీ సెంటర్ అధినేత డా. కొల్లూరి గురునాథరావు, ఇదే బ్యాచ్‌కు చెందిన విజయవాడలోని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ అధినేత డా. పల్లెం పెద్దేశ్వర్‌రావు తమ వంతుగా డొనేట్ చేశారు. మరో లెక్చర్ గ్యాలరీలో ఇదే బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి, హైదరాబాద్‌లోని మైత్రి హాస్పిటల్స్ అధినేత డా.వేగుంట ప్రకాష్ బాబు, డా.వేగుంట మాధవి మరో డిజిటల్ స్మార్ట్ బోర్డును డొనేట్ చేశారు. కాగా ఆధునీకరించిన పారామెడికల్ లెక్చర్ గ్యాలరీలను మెయిన్ బిల్డింగ్‌ను ఆరోగ్య, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ మాజీ మంత్రి, కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్, ముఖ్యఅతిథులుగా కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వి.వెంకటేశ్వర రావు(కొండబాబు), కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు(నానాజి), ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ డా. ఏవీ కృష్ణం రాజు, మాజీ డీఎంఈ డా.డి.కృష్ణారావు, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్, ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డా. డీఎస్ వీఎల్ నర్సింహం, కాకినాడ జీజీహెచ్ సూపరింటిండెంట్ డా.ఎస్ లావణ్యకుమారి తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరై ఆధునీకరించిన పారా క్లినికల్ లెక్చర్ గ్యాలరీలను ప్రారంభిస్తారు.






### మరికొందరు ముందుకు రావాలన్నదే మా తపన..: డా.కే.గురునాథరావు (ప్రఖ్యాత కిడ్నీ వైద్య నిపుణులు)

తమకు విద్యా బుద్ధులు నేర్పి వైద్య విద్యలో నిష్ణాతులుగా తీర్చిదిద్దిన రంగరాయ మెడికల్ కాలేజీకి ఏదో చేయాలన్న మంచి ఆశయంతో మా బ్యాచ్ అంతా ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. మేము శ్రీకారం చుట్టిన ఈ క్రతువును మరికొందరు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వస్తే జీవిత పాఠాలు నేర్పిన కళాశాల అభివృద్ధికి మనం పాటుపడ్డ వాళ్లం అవుతాం. జీవితంలో ఎన్నో సాధించాం.. మరెన్నో సాధించబోతున్నాం.. కానీ మనకు ఇంత గుర్తింపునిచ్చిన మెడికల్ కాలేజీకి మనం సంపాదించిన దాంట్లో కొంత ఖర్చుచేయడం అందరికీ ఆనందంగా అనిపించింది. స్నేహానికన్న మిన్న మరేదీ లేదు. తులతూగే సంపదలున్నా స్నేహానికి సరిరావు, త్యాగానికి అర్థం, లోభాలకు, మోసాలకు లొంగనిది కూడా స్నేహమే. అందుకే చరిత్రలో చెరిగిపోని స్నేహానికి సజీవ సాక్ష్యంగా నిలవాలన్న పవిత్రమైన ఆశయంతో రూ.60లక్షలు పోగుచేసి స్నేహితులం అందరం ఈ క్రతువును విజయవంతంగా పూర్తిచేశాం.